మాదకద్రవ్యాలతో భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు : ఎస్ఐ

విశాలాంధ్ర-పొందూరు: బాల్యంలోనే విద్యాభివృద్ధి కృషితో ఉన్నత శిఖరాలకు ఎదగాలే తప్పా, మైనర్ దశలో డ్రైవింగ్, మద్యం,సెల్ఫోన్ అలభాట్లకు బానిసలై జీవితాన్ని వృదా చేసుకోవద్దని స్థానిక ఎస్సై సత్యనారాయణ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే పిల్లల తల్లిదండ్రుల పై కేసు నమోదు చేస్తామన్నారు. చదవవలసిన సమయంలో క్రమశిక్షణతో చదవాలి తప్ప, డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్లో మాట్లాడుతూ మీ జీవితాలను వృధా చేసుకోవద్దని హెచ్చరించారు. తల్లిదండ్రులు నమ్మకంతో బుద్ధిగా చదువుకుంటారని పాఠశాలకు పంపిస్తే కాలాన్ని వృధా చేసి మైనర్ పిల్లలైనా మీరు వాహనాల మోజులో రోడ్లు ప్రమాదం జరిగితే నేను గన్న తల్లిదండ్రులు పడే బాధలను నీకు తెలుసా అంటూ ప్రమాదాలపై విపులంగా విద్యార్థులకు వీడ మరిచి బోధించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-పలాస: వజ్రపుకొత్తూరు మండలం వెంకటాపురం11 కెవి ఫీడర్ లో విద్యుత్ లైన్ లపై చెట్ల కొమ్మలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని దీనివల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడు తుందని ఈఈ (ఆపరేషన్) పి.యోగేశ్వరరావు గురువారం ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు లక్ష్మీపురం, కిస్టుపురం, పిజెపురం, గరుడఖండి, గోపాలపురం, సరియపల్లి, మహాదేవపురం, బట్టుపాడు, వెంకటాపురం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని వినియోగదారులు విద్యుత్శాఖకు సహ కరించాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట నూతన సంఘం ఏర్పాటు

విశాలాంధ్ర-కవిటి: కవిటి శ్రీ చింతా మణి అమ్మవారి ఆలయ ప్రాంగణం లో గురువారం కవిటి మండలం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట నూతన సంఘం ఏర్పాటైంది. ఇచ్ఛాపురం నియోజక వర్గం ఎస్సీ వర్గీకరణ పోరాట సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ సంఘంలో అధ్యక్షులుగా బాగ వేణు, ప్రధాన కార్యదర్శిగా మద్దిలి కేశవరావు, ఉపాధ్యక్షులుగా జడ్డిడి లింగరాజు, బలగ ధర్మారావు, పందిరి కేశవ రావు, పాటి కుమార్, సహాయ కార్యదర్శులుగా దద్ద ధర్మారావు,మురిడి సుధాకర్, దుండంగి జీవన్ లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా దుండంగి వాసు,గౌరవ సలహాదారులుగా దీపాల జగన్నాయకులు, బాగ నందేశ్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సంఘ అధ్యక్ష, కార్యదర్శులు సల్ల దేవరాజు, పందిరి లోకేష్, ఉపాధ్యక్షులు డొప్ప వెంకటరావు, నూతలపాటి బాబూరావు, కన్వీనర్ బుస్కల ఈశ్వరరావు, వంకిల కేశవరావు, కొప్పల హేమంత్, కొక్కిరి రాజు, రవి, సంఘ నాయకులు పాల్గొన్నారు.

పాఠశాల ఆకస్మిక తనిఖీ...

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: సంత బొమ్మాళి పంచాయితీలో కల, బీసీ కాలనీ ఎంపీపి పాఠశాలను సంత బొమ్మాళి స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బరాటం కామరాజు గురువారము ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అకడమిక్ రికార్డ్స్ తనిఖీ చేశారు. అలాగే విద్యార్థులకు పాఠాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

మామిడిపల్లి ఫీడర్లో విద్యుత్కు అంతరాయం

విశాలాంధ్ర-సోంపేట: ఈ మండలం మామిడిపల్లి ఫీడర్లో చెట్ల కొమ్మలు తొలగించనున్న నేపథ్యంలో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పలాస ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యోగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. దీని వల్ల మామిడిపల్లి, టి.శాసనాం, గొల్లూరు, ఉప్పలాం, సిరిమామిడి, ఎర్రముక్కాం, రాణిగాం, బట్టిగళ్లూరు, కొత్తరాజాం, అనంతపురం తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం వాటిల్లుతుందని పేర్కొన్నారు.

'మైన్స్ అధికారిగా విజయలక్ష్మి బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-టెక్కలి: టెక్కలి మైన్స్ అధికారిగా గురువారం విజయ లక్ష్మి బాధ్యతలు స్వీకరించారు .గ్రానైట్ యాజమాన్యం ప్రతినిధులు స్వాగతిస్తూ ఆమెను మర్యాద పూర్వకంగా కలిశారు. ఇంతవరకు పర్మిట్లు లేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలోనే అన్నిటినీ పరిశీలించి పర్మిట్లు ను అందజేస్తామని తెలిపారు. అనంతరం రాంపురం వద్ద జరిగిన గ్రానైట్ లారీ బోల్తా ఘటననీ పరిశీలించారు. బ్లాక్స్ కొలతలు తీసి అక్రమమా, సక్రమమా అనేది తెలుస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మైన్స్ కార్యాలయ సిబ్బంది, గ్రానైట్స్ యాజమాన్యాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలల విలీనాన్ని తక్షణమే రద్దు చేయాలి

విశాలాంధ్ర-పొందూరు: ఉన్నత పాఠశాలల్లో ప్రాథమిక తరగతుల విలీనాన్ని తక్షణమే రద్దు చేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల అధ్యక్షులు తమ్మినైన సన్యాసిరావు తెలిపారు. జి. సిగడాం మండలంలోని ఉపాధ్యాయుల సమస్యలు తెలుసుకునేందుకు పలు పాఠశాలలను సందర్శించారు. ఆనందపుర అగ్రహారం ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతూ గతంలో 117 జిఓ ప్రకారం 3, 4, 5 తరగతులను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసి ప్రాథమిక విద్యను నాశనం చేశారని ప్రస్తుత కూటమి ప్రభుత్వం దీనిపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. 98మందికి తక్కువ విద్యార్థులు ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్ లను నియమించాలని డిమాండ్ చేశారు. బాత్ రూమ్ ఫోటోలు తీసే పనిని యాజమాన్య కమిటీ లకు అప్పజెప్పకుండా మొత్తం ప్రక్రియను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు శిల్లా భాస్కరరావు, గురుగుబెల్లి శ్రీరామదత్త తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా పౌష్టికాహారం మాసోత్సవం

విశాలాంధ్ర-టెక్కలి: గర్భిణీ స్త్రీలు రక్తహీనత లేకుండా పౌష్టికాహారం తీసుకుంటే పుట్టే బిడ్డ ఆరోగ్యం బాగుంటుందని సిడిపిఓ డి ఉమామహేశ్వరి, ఐసిడిఎస్ పిఓ శోభారాణి అన్నారు. మండలంలో తిర్లంగి, మొదుగవలస అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా పౌష్టికాహారం మాసోత్సవం నిర్వహించారు. ముందుగా ర్యాలీని నిర్వహించారు. పౌష్టికాహార ప్రదర్శన నిర్వహించి గర్భిణీలు బాలింతలకు ఆవశ్యకతను వివరించారు. పలు కూరగాయలు, పప్పు దినుసులు, చిరుధాన్యాలు, పళ్ళు, పిండి వంటలతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తీసుకోవలసిన పోషక ఆహారం గురించి తెలిపారు. బిడ్డ పుట్టినప్పటి నుండి వేయించాల్సిన టీకాలన్నీ సకాలంలో వేయించాలని అన్నారు. ఆరు నెలల పాటు తల్లిపాలుతో పాటుగా అనుబంధ పోషక ఆహారాన్ని అందిస్తూ బిడ్డ ఎదుగుదల బాగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రంలో పోషక ఆహారం అందిస్తారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆకుకూరలు, ఫ్రూట్స్, కోడిగుడ్లు ఆహారంగా తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. బిడ్డకు రెండేళ్లు నిండే వరకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సంధ్యారాణి, టిడిపి నాయకులు అప్పలస్వామి, మట్ట పురుషోత్తం, ఇప్పిలి జగదీశ్వరరావు యాదవ్, మురళి, రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి, పెద్ద సంఖ్యలో అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వంద రోజుల్లో ఎన్నో ఘనతలు

- కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు
- మంచినీళ్ల పేటలో ఇది మంచి ప్రభుత్వం

మత్స్యకారులకు అండగా నిలుస్తాం

వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: అంధకారంలోకి నెట్టేసిన రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం తిరిగి వెలుగుల్లోకి తెచ్చిందని, వంద రోజుల పాలనలో ఎన్నో ఘనతలు సాధించామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు.గురువారం మండలం మంచి నీళ్ళపేటలో నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం'ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత ఐదేళ్లలో ఎన్నో ఇబ్బందులు చూశాము. అధికారంతో పని లేని అభిమానం మాత్రమే ఉన్న గ్రామం మంచి నీళ్ళ పేట. రూ.3 వేలను వెయ్యి పెంచి మూడు నెలల బకాయిలు కూడా చెల్లించిన ప్రభుత్వం మనది. రూ.5 కే అన్న క్యాంటీన్ తో నాణ్యమైన భోజనం ఇచ్చే 178 క్యాంటీన్లు పెట్టాము. ఎన్నికల హామీ ప్రకారం ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేశాం. ఎన్ని కష్టాలు వచ్చినా ఎన్ని సమస్యలు వచ్చి నా ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు రాష్ట్రం కోసం శ్రమిస్తున్నారని చెప్పారు. అలాగే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ పదవులు శాశ్వతం కాదు. చేసిన మంచి పనులు శాశ్వతం. ఉద్దానం ప్రాంతానికి ప్రత్యేకంగా మళ్ళీ ఉద్యానవన శాఖ ఏడీ కార్యాలయం ఏర్పాటు చేశాం. పాడేరు తరలిపోయిన కార్యాలయాన్ని 100 రోజుల్లో తెప్పించుకున్నాము. వేటకు వెళ్ళి మత్స్యకారులు దురదృష్టవశాత్తూ చనిపోతే రూ.10 లక్షలు పరిహారాన్ని ఇచ్చేలా గత వంద రోజుల్లోనే నిర్ణయాలు జరిగాయి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టాన్ని రద్దు చేయగలిగాము. పలాస లో వంతెనలకు అప్రోచ్ కూడా వేయలేని గత ప్రభుత్వాన్ని చూశాము. సముద్రానికి ఆనుకుని మేము రహదారి నిర్మిస్తాము. ఆర్థిక సమస్యలున్నాయి. ఇచ్చిన హామీ ఒక్కొక్కటీ అమలు చేస్తాము. దీపావళి నుంచి మూడు సిలిండర్ల హామీ నెరవేరుస్తాం. 2017లో మేము అన్ని అనుమతులు ఇచ్చిన ఫిష్ల్యాండ్ సెంటర్ ను పూర్తిచేస్తాము. మంచి నీళ్ళపేట వాసుల భవిష్యత్తుకు అది భరోసా ఇస్తుంది. వేటకు వెళ్లే బోట్లకు శాటిలైట్ సిస్టం అందజేస్తాము. చేపలు సమృద్ధిగా దొరికేలా, వాతావరణ సమాచారం అందేలా చర్యలు తీసుకుంటాము. జిల్లాలో అన్ని బోట్లకు ఇది అందజేస్తాము. రూ.32000 కోట్లు నా శాఖకు బకాయిలు ఉన్నాయని అచ్చెన్నాయుడు తెలిపారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ గత 100 రోజుల్లో మెరుగైన లక్ష్యాలను చేరుకున్నామని చెప్పారు. 15వ ఆర్థిక సంఘ నిధులు విడుదల అయ్యాయని మంచి పనులు చేపట్టాలని కోరారు. స్వర్ణాంధ్ర, స్వర్ణ శ్రీకాకుళం కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం స్ఫూర్తిగా తీసుకుని చెత్తను రోడ్లపై పారవేయకుండా చూడాలని అన్నారు. స్థానిక శాసన సభ్యురాలు గౌతు శిరీష మాట్లాడుతూ మత్స్యకారులు ఎప్పుడూ మా మంచి ప్రభుత్వానికి అండగా నిలిచారన్నారు. అధికారంలోకి వచ్చిన 30 రోజుల్లోనే వంశధార నీటిని పలాస, వజ్రపు కొత్తూరు కు తీసుకు వచ్చి పని చేసే ప్రభుత్వం అని నిరూపించుకున్నామన్నారు. వీలైనంత త్వరలోనే మత్స్యకారులకు రూ.20 వేలు ఇచ్చే పని ప్రారంభిస్తామన్నారు. మత్స్యకారుల కోసం ఇక్కడే ఫిషింగ్ జెట్టి త్వరలోనే పూర్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాబు మంచి పరిపాలకులు...

ఇది మంచి ప్రభుత్వంలో ఎమ్మెల్యే మామిడి

విశాలాంధ్ర-కొత్తూరు: రాజకీయ .సుపరిపాలన దక్షులు. నారా చంద్ర బాబు నాయుడు పై నమ్మకం తోనే రాష్ట్ర ప్రజలు అధికారాన్ని కూటమి పక్షానికి అప్పగించారని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి. వంద రోజులు అయిన సందర్భంగా. కొత్తూరు మండలం ఇరపాడు ఆర్ &ఆర్ కాలనీ బిట్-3 గ్రామంలో జరుగుతున్న సభలో.ఆయన మాట్లాడారు. మొన్న విజయవాడలో జరిగిన పకృతి వైపరీత్యాల వల్ల విపత్కర పరిస్థితుల నుంచి ప్రజలను ఆదుకున్న మన సిఎం చంద్రబాబు నాయుడు మన పార్టీ నాయకులకు, ప్రతి ఒక్కరికి ఆదర్శం అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యా క్రమానికి గ్రామాలకు మేము వెళ్తుంటే ప్రజలు ఆనందంతో స్వాగతం పలుకుతున్నారని, ఇది ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అని మామిడి అన్నారు. కార్యక్రమంలో కొత్తూరు మండలం కూటమి నాయకులు, వైస్ ఎంపీపీ లోతూగెడ్డ తులది వరప్రసాద్ రావు, టీడీపీ నాయుకులు మాత ల గాంధీ స్థానిక సర్పంచ్ కే.శ్రీనివాస రావు ,టీ.తిరుపతి రావు ,జి.కమలాకర్ ,ఏ.దశరథ రావు,... కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ఉమ్మడి కూటమి ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే రమణమూర్తి

విశాలాంధ్ర-జలుమూరు: రాష్ట్రంలో ఉమ్మడి కూటమిప్రభుత్వం అధికారం చేపట్టి వంద రోజుల్లో సాధించిన ప్రగతిపై గ్రామాల్లో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం ప్రవేశపెట్టింది. జలుమూరు మండలం శ్రీముఖలింగం గ్రామంలో గురువారం ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ ఎన్డీఏ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలతో ప్రజల చేత మంచి ప్రభుత్వంగా గుర్తించ బడిందని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తమన్న గారు సతీష్, జడ్పిటిసి ప్రతినిధి మెండ రాంబాబు, ఎంపీడీవో ఉమా మహేశ్వరరావు, తాసిల్దార్ జి లక్ష్మీనారాయణ, పలు శాఖ అధికారులు పార్టీ ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి పాలన

ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్

విశాలాంధ్ర-కవిటి: కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందిస్తుందని ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రమైన కవిటి లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు చేసి వంద రోజులు అయిన సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. ఇంటి గోడలకు స్టిక్కర్లను అతికించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వంద రోజుల్లోనే ప్రజల మన్నన పొందిందన్నారు.ప్రజలకు సంతృప్తికర పాలన అందిస్తుందని అన్నారు.దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలెండర్లు పథకం అమలు జరుగుతుందని చెప్పారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు, జనసేన ఇంచార్జ్ దాసరి రాజు,మాజీ జడ్పిటిసి సభ్యులు పొందల కృష్ణారావు, బెందాళం రమేష్, కోర్రాయి వాసు యాదవ్, సంతోష్ పట్నాయక్, ఆరంగి మధు, దుర్యోధన, తాసిల్దార్ మురళీమోహన్, ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వంద రోజుల్లోనే సంతృప్తికర పాలన : ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్(గార): రాష్ట్రంలో ప్రస్తుతం ప్రజలకు సంతృప్తికర పాలనందుతోందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. గార మండలం ఇబ్రహీంబాద్లో గురువారం ఇది మన మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం వైపు నడిపిస్తున్న ఇది మంచి ప్రభుత్వమని 40 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ చరిత్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి పథంలోకి తీసుకువెళుతున్నారని పేర్కొన్నారు. ఈ కూటమి ప్రభుత్వం ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరాలు తెలియజేసే కరపత్రాల పంపిణీ, స్టిక్కర్లు అంటించే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కూటమి మండల నాయకులు, కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధిపై ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ప్రజలకు వివరణ

విశాలాంధ్ర-జలుమూరు: రాష్ట్రంలో ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజుల్లో ప్రజలు ఊహించని అభివృద్ధి సంక్షేమ పథకాలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టారని పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు అన్నారు. పాతపట్నం మండలం రైతు లక్ష్మీపురం గ్రామంలో గురువారం నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వమే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. 100 రోజుల్లో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేర్చిన ఘనత ఉమ్మడి కూటమి ప్రభుత్వాన్ని దేనని అన్నారు చేపట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. ముందుగా ఐ సి డి ఎస్ కార్యక్రమాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాసిల్దార్ పలు శాఖ అధికారులు పార్టీ నేతలు గ్రామస్థాయి అభిమానులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

పుణ్యక్షేత్రం శ్రీముఖలింగం ఆలయం చుట్టూ సీసీ రోడ్డు పనులు శంకుస్థాపన ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర-జలుమూరు: ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలం శ్రీముఖలింగం లో కొలువైయున్న శ్రీమద్కేశ్వర స్వామి ప్రధాన ఆలయం చుట్టూ 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డును నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర దేశంలోనే ఎంతో పవిత్రమైన పుణ్యక్షేత్రం ను ఎంతో అభివృద్ధి చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని కనుక సాయి శక్తుల మరింత అభివృద్ధి కృత చేస్తానని అన్నారు. ముందుగా స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ కార్య నిర్వహణ అధికారి పీ ప్రభాకర్ రావు, అర్చక సంఘ అధ్యక్షులు శేషాద్రి వెంకటాచలం, స్థానిక సర్పంచ్ తమన గారి సతీష్, జడ్పిటిసి ప్రతినిధి మెండ రాంబాబు, మండలానికి చెందిన పలువురు టిడిపి నేతలు మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

"ప్రభుత్వ పథకాల పై ఇంటింటికి అవగాహన"

విశాలాంధ్ర-టెక్కలి: కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు సందర్భంగా రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రి కింజిరాపు రామ్మోహన్ నాయుడు ఆదేశాల మేరకు గురువారం ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని కండిక పేట, చిన్న లక్ష్మీపురం గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వ కరపత్రాలు, గోడ పత్రికను అతికిస్తూ, ప్రభుత్వం చేసిన పనులు కోసం వివరించారు. నిరుద్యోగులకు డీఎస్సీ నోటిఫికేషన్ వేసి 16,432 ఉద్యోగాలు భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశారని, ప్రతి ఒక్కరి ఆకలి తీర్చే విధంగా అన్నా క్యాంటీన్ ను 5 రూపాయల భోజనానికి పునః ప్రారంభించారని అన్నారు. ఇంకా రానున్న రోజులలో వివిధ పథకాలను అమలు చేసే ప్రయత్నంలో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట శివరామరాజు, బొడ్డేపల్లి షణ్ముఖరావు, ఎండ భీమరావు, బడగల బైరేగేదాస్, అల్లు తులసి, చమళ్ల వినోద్ కుమార్, బలగ తేజ, చమ్మళ్ళ సాయి, దాసర చందు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేటి విద్యుత్ సరఫరా కి అంతరాయం

విశాలాంధ్ర-నందిగాం: మండలం కొత్త అగ్రహారం విద్యుత్ ఉపకేంద్రం నుంచి విద్యుత్ సరఫరా చేయబడుతున్న గ్రామాలకు శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి శంకర్రావు తెలిపారు. 11 కె.వి దేవిపురం ఫీడరు జంగిల్ పేరెంట్స్ చేపడుతున్నందున సరఫరా నిలిపివేయబడుతున్నామని వినయకదారులు సహకరించాలని కోరారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పారిశుధ్య సిబ్బంది నిరంతం పట్టణ పరిశుభ్రత కోసం పాటుపడుతున్నారని, అందుకు ప్రజల సహకారం కూడా చాలా ముఖ్యమని శానిటరీ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర పారిదా అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం పురపాలక సంఘం కార్యాలయ పరిసరాలు, మెయిన్రోడ్డులో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఉప్పాడ వీధిలో ప్రజలకు పారిశుధ్యం, పరిసరాల పరిశుభ్రత గూర్చి అవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరు తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తలను సేకరించే బండ్లకు వాటిని అందివ్వాలని సూచించారు. సచివాలయం వార్డ్ శానిటేషన్, ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

28న తలపెట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గ పరిశీలకులు తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-ఆమదాలవలస: తిరుమల పవిత్రత ను లడ్డు విశిష్టతను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపవిత్రం చేసినందుకు గాను ఆ పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు వైయస్సార్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో మరియు మండల కేంద్రాల్లో వైయస్సార్ పార్టీ శ్రేణులు స్థానిక దేవాల యాల్లో ప్రత్యేక పూజలు చేసి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిష్టను లడ్డు పవిత్రను ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింప జేయాలని మాజీ స్పీకర్ జిల్లా పార్లమెంటరీ పార్టీ నియోజకవర్గ పరిశీలకులు తమ్మినేని సీతారాం పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు దిగ్విజయం చేయాలని ఆయన కోరారు. పార్లమెంటరీ పార్టీ నియోజకవర్గ పరిశీలనగా నియమితులైన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం కు వైసిపి నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలుపారు. పొందూరు మండలానికి సంబంధించి లోలుగు శ్రీరాములు నాయుడు, గంట్యాడ రమేష్, చింతాడ ప్రసాద్ మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు కొంచాడ రమణ మూర్తి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాడన సునీల్, వైస్ ఎంపీపీ ప్రతినిధి వాండాన సూరపు నాయుడు, గుడ్ల మోహన్ పకీర్ తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

సుందర నగరానికి నగర ప్రజలు సహకరించాలి

స్వచ్ఛత హి కార్యక్రమంలో వెల్లడించిన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



విశాలాంధ్ర-శ్రీకాకుళం: శ్రీకాకుళాన్ని సుందర నగరంగా తీర్చి దిద్దడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. ఏడు రోడ్ల కూడలి వద్ద ఉమారుద్ర కోటేశ్వర స్వామి ఆలయ వద్ద నాగావళి నది తీర ప్రాంతంలో పరిశుభ్రత గల స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి, శాసన సభ్యులు గొండు శంకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లతో కలసి గురువారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగావళి, వంశధార నదుల పరిశుభ్రత పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. నగరంలో అన్ని ప్రాంతాల నుండి వచ్చే మురుగు నీటిని ఒకే ప్రాంతానికి చేర్చి దానిని శుభ్రపరచి నదిలో వదిలే విధంగా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఇందుకు నిదులు, భూమిని కూడా కేటాయించినట్లు చెప్పారు. అన్ని ప్రాంతాల నుండి సేకరించిన చెత్తను రివర్ వ్యూ పార్క్ దగ్గరలో డంప్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు వినియోగించే కొబ్బరి బొండాలు, డైపర్స్, శాంపూ ప్యాకెట్లు, తదితరమైన వ్యర్థ పదార్థాలు నదీ తీర ప్రాంతంలో వేయరాదని, వ్యర్థాలను ఇంటి వద్దే వుండనిస్తే పారిశుధ్యం కార్మికులు వచ్చి తీసుకు వెళతారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని భాగస్వాములు కావాలని ఆయన కోరారు. స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ నదులు దైవాలతో సమానమని శ్రీకాకుళం జిల్లాలో ఉన్న నాగావళి, వంశధార నదుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. దేశంలో స్వచ్ఛ నగరాల జాబితాలో శ్రీకాకుళం ఉండాలనేది లక్ష్యమన్నారు. శ్రీకాకుళం నగరంలో నాగావళి నది ప్రవహించే ఒడ్డున సుందరమైన పార్కులు, చక్కని రహదారి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. వ్యర్థ పదార్థాలు నదిలో ఎవరూ వేయొద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా తడి, పొడి చెత్తలను వేరు చేసి ఇంటి వద్దే ఉంచితే పారిశుధ్య కార్మికులు వచ్చిన తర్వాత వారికి అందజేయాలన్నారు. మన ఇళ్లతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. శుభ్రంగా ను, ఆరోగ్య కరంగా ఉంటుందని పేర్కొన్నారు. పోలీసు స్టేషన్లో కూడా పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రారంభించడమైనదని, పోలీసు స్టేషన్లే కాకుండా పరిసరాలను శుభ్రపరచు కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. నిత్య జీవితంలో పరిశుభ్రతను ఒక భాగంగా చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. అనంతరం పార్కులో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి, శాసన సభ్యులు గొండు శంకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మొక్కలు నాటి పెయిటింగ్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు, జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ ఉమామహేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. మీనాక్షి, ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి బి. తారక ప్రసాద్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ బి. కరుణ శ్రీ, రిటైర్డ్ ఆర్డీఓ పిఎంజె బాబు, ఇతర అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

గురువాంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

విశాలాంధ్ర-రణస్థలం : మండలం జెఆర్‌పురం గురవాంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై 'ఇది మంచి ప్రభుత్వం' ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వంద రోజుల్లో అవ్వా,తాతలకు నెలకు రూ.4 వేలు పింఛన్, దివ్యాంగులకు నెలకు రూ.6 వేలు అందిస్తున్నామని తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేసి ప్రజల ఆస్తుల భద్రత కల్పించామని పేర్కొన్నారు. నిరుద్యోగుల కోసం మెగా డీఎస్సీ ప్రకటన, అనేక మంది పేదల ఆకలి తీర్చుతున్న అన్న క్యాంటీన్‌ల ఏర్పాటు జరిగిందన్నారు. రైతుల వద్ద నుంచి ధాన్యం సకాలంలో కొనుగోలు చేసి ఆదుకున్నామని, వరదల సమయంలో సహాయక చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం అన్నివిధాలా చర్యలు చేపడుతోందని వివరించారు. ఈ తదితర నాయకులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా 'ప్రభుత్వాసుపత్రి' ప్రహరి గోడ

భయం నీడలో ఉంటున్న గర్భిణీలు, బాలింతలు

విశాలాంధ్ర- నరసన్నపేట: స్థానిక సామాజిక ప్రభుత్వ ఆసుపత్రికి ప్రహరీ గోడ నిర్మాణం అసంపూర్తిగా దర్శనమిస్తోంది. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వాసుపత్రి నిర్మాణానికి ముందుకు వచ్చిన ఎన్ఈసి కంపెనీ ఆసుపత్రిలో అసంపూర్తిగా పనులు చేసి, చేతులు దులుపుకుంది. ఆసుపత్రిలో నిర్మాణం చేసిన పనులకు గత వైసిపి ప్రభుత్వం బిల్లులు చేయకపోవడంతో ఆసుపత్రి వెనుక ఉన్న ప్రహరీ గోడ పనులను పిల్లర్లు వేసి సగం లోనే నిలిపివేసింది. దీనితో స్థానిక నేతాజీ వీధి నుండి కోవెల వీధి వరకు నిర్మాణం చేయవలసిన ప్రహరీ గోడను అర్ధాంతరంగా నిలిపివేయడంతో ఆసుపత్రిలోని రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో పందులు, కుక్కలు ఆసుపత్రి వెనుక భాగం నుండి లోపలకి వస్తున్నాయని రోగులు విమర్శలు చేస్తున్నారు. నిత్యం డెలివరీ కోసం వచ్చే గర్భిణీలకు ఆసుపత్రిలో శస్త్రచికిత్సలు చేయడం జరుగుతుంది. చిన్నారులను ప్రసవించిన బాలింతలు భయం భయంగా ఆసుపత్రిలో ఉంటున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు ఈ సమస్యపై దృష్టి సారించి, ప్రహరీ గోడను త్వరగా నిర్మాణం చేయించాలని రోగులు బంధువులు కోరుతున్నారు.

స్కూల్ విద్యార్థి దుర్మరణంపై తక్షణ నివేదిక అందించండి

- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: రణస్థలం మండలం పాతర్లపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థి వనం కృష్ణంరాజు స్కూల్ పైభాగాన గల స్లైడ్ కూలి మృతి చెందిన దుర్ఘటనపై తక్షణ నివేదిక అందించాలని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్,విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం తెలిపారు. గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ జరిగిన దురదృష్టకర సంఘటపై తమ కమిషన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోందని అన్నారు,ముందస్తుగా ఇటువంటి ప్రమాదాలు జరగక మునుపే వివిధ తాత్కాలిక భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు విద్యార్థులకు తగిన సూచనలు,సలహాలిచ్చి ఉంటే ప్రాణాలు ఇలా గాలిలో కలిసి ఉండేవి కావన్నారు,ఈ మండలంతో పాటు జిల్లాలో ఇటువంటి భద్రతా గోడలు లేని పాఠశాలలు ఎన్ని ఉన్నాయో సంభందిత వివరాలు జిల్లా అధికారులు యుద్ధ ప్రాతిపదికన అందిస్తే విద్యార్థుల భవితను దృష్టిలో ఉంచుకొని శ్రీకాకుళం జిల్లా అధికార యంత్రాంగానికి వివిధ సిఫారసులు చేసేందుకు తాము ప్రణాలికాయాకాయుతంగా ఉన్నామని సీతారాం చెప్పారు.

స్కౌట్ సైడ్ గైడ్స్ ఆవశ్యకతపై కమిషనర్ బుజ్జి అవగాహన

విశాలాంధ్ర -జలుమూరు: ప్రతి విద్యార్థిని విద్యార్థులు స్కౌట్ అండ్ గైడ్స్ కోసం తెలుసుకోవలసిన బాధ్యత ఉందని జలుమూరు మండలం కరవంజ ఏపీ మోడల్ స్కూల్ జూనియర్ కాలేజ్ లో గురువారం వాటి ఆవశ్యకత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి స్కౌట్ అండ్ గైడ్స్ డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ కమిషనర్ బుజ్జి పాల్గొని పలు విషయాలు పిల్లలకు వివరించారు. నియామకం అయిన పిల్లలకు యూనిఫారం పంపిణీ చేశారు. మోడల్స్ స్కౌట్ గైడ్స్ క్లాసులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గణేష్ పట్నాయక్, సీనియర్ పిజిటి మరియు డిస్ట్రిక్ట్ కమిషనర్ రోవర్ శ్రీ జి లక్ష్మీనారాయణ, సీనియర్ పిజిటి వాసుదేవరావు, స్కౌట్ మాస్టర్ రావాడ శ్రీనివాసరావు, గైడ్ కెప్టెన్ పులిగాపు మాధవి, మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో యువ నాయకులు కృష్ణ చైతన్య పరామర్శలు

విశాలాంధ్ర-జలుమూరు: సారవకోట మండలం బుడితి పంచాయతీ బుడితి జంక్షన్ లో అనారోగ్యంతో బాధపడుతున్న షిఫాన్ కృష్ణారావుని గురువారం నరసన్నపేట నియోజకవర్గ యువ నాయకులు పోలాకి జడ్పిటిసి ధర్మాన కృష్ణ చైతన్య పరామర్శించారు. ఇటీవల ద్విచక్ర వాహన ప్రమాదంలో గాయపడ్డ బార్ సురేష్ చీడిపూడి పంచాయతీలో కంటి ఆపరేషన్ చేయించుకున్న మాజీ సర్పంచ్ గేదిల మనోహర్ నాయుడుని అలుగు పంచాయతీ మార్గవలస గ్రామంలో ఇటీవల మరణించిన రావాడ జగన్నాథరావు కుటుంబానికి అలుదు రేగేటి అన్నపూర్ణమ్మ కుటుంబ సభ్యులను ధర్మాన కృష్ణ చైతన్య పరామర్శించారు. ఆయనతోపాటు మండల వైసీపీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, సర్పంచ్ సాగిపల్లి దండాల్సి, మాజీ సర్పంచ్ యాల శ్యాంసుందర్, బుర్తి అవలంగి పలు ప్రాంతాలకు చెందిన వైసిపి నేతలు పాల్గొన్నారు.

పంచాయతీ సమస్యలపై గ్రామసభ

విశాలాంధ్ర - టెక్కలి: పంచాయతీలో ఉన్న అన్ని గ్రామాల సమస్యలను ఒక్కొక్కటిగా తీర్చే విధంగా కృషి చేస్తామని బిజెపి మోర్చ జిల్లా అధ్యక్షులు జన్ని పరమేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా మేఘవరం పంచాయతీ గ్రామ సచివాలయంలో గురువారం అధికారులు, కూటమి ప్రభుత్వం సభ్యులుతో గ్రామ సభ నిర్వహించారు. గ్రామాలలో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా తీర్మానించుకున్నారు. పంచాయతీకి సంబంధించి పలు తీర్మానాలు చేస్తూ సంతకాలతో ఆమోదయోగ్యం పొందారు. అనంతరం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సభలో నియోజకవర్గం కో- కన్వీనర్ నడిపూరి లక్ష్మీనారాయణ, స్వచ్ఛభారత జిల్లా కన్వీనర్ చిట్టిబారికి లింగరాజు, మోర్చ ప్రధాన కార్యదర్శి రంకిడి నీలయ్య,మండల ప్రధాన కార్యదర్శి శాసపురి శ్రీను, టీడీపీ మాజీ ఎంపిటిసి కెల్లి శ్రీరామ్మూర్తి, ధవళ వందనం, పొట్నూరి చిరంజీవి, మల్లెపురం రామారావు, గంట రాజారావు, వైసీపీ సర్పంచ్, ఎంపీటీసీ, వార్డు మెంబర్లు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధే విద్యాకమిటీ ధ్యేయంగా పనిచేయండి

- మండల విద్యాశాఖాధికారి పట్నాన రాజారావు

విశాలాంధ్ర-పొందూరు: పాఠశాల అభివృద్ధి విద్యా కమిటీ ధ్యేయంగా పనిచేయాలని మండల విద్యాశాఖ అధికారి పట్నాన రాజారావు అన్నారు. బెజ్జిపురం యూత్ క్లబ్ సంస్థ సహకారంతో నిర్వహించిన విద్యా కమిటీ పాలకవర్గ విధులు బాధ్యతలు పై నిర్వహించిన అవగాహన సమావేశంలో మాట్లాడుతూ పై విధంగా అన్నారు. బడి ఈడు పిల్లలను బడికి చేసే కార్యక్రమం తో పాటు పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. పాఠశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్ది అభివృద్ధి బాటలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏం పి యు పి స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి. కృష్ణారావు, బెజ్జిపురం యూత్ క్లబ్ ప్రతినిధులు కాళ్ల శ్రావణి, పి.అప్పలనాయుడులు మాట్లాడుతూ పిల్లల విద్యా భవిష్యత్తును ప్రగతి బాటలో నడిపేందుకు బెజ్జిపురం యూత్ క్లబ్ ఎల్లవేళలా ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. పాఠశాలలు ప్రగతి బాటలో నడిపేందుకు పేరెంట్స్ కమిటీ సహకరించాలని మీ ప్రోత్సాహమే పాఠశాల అభివృద్ధికి సోపానాలు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలోవిద్యా కమిటీ పాలకవర్గం అంగన్వాడి ఆశా వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

విశాలాంధ్ర-నందిగాం: గురుపూజోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయుడుగా అవార్డును అందుకున్న మండలం లక్కదాసుపురం జడ్పీ ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు టీ ప్రసాదరావును గ్రామస్తులు, విద్యార్థులు గురువారం సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లోకనాథం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఉత్తమ ఫలితాలు సాధనకు తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని మండలం లకిదాస్ పురం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిలికి కృష్ణారావు అన్నారు. పాఠశాలలో గురువారం 10వ తరగతి విద్యార్థులు తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఇంటి వద్ద టీవీలకు సెల్ ఫోన్లు దూరంగా ఉండేటట్లు చూడాలని ఆయన కోరారు. మంచి ఆహారం తగినంత నిద్ర ఉండాలని నొక్కి చెప్పారట ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి : ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర-పలాస : పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. చినబడాం చెరువు గట్టు వద్ద టింబర్ డిపో యజమాని నర్తు దేవి పుట్టినరోజు సందర్భంగా గురువారం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా మానవాళికి ప్రాణవాయువు లభిస్తుందన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో చెట్లు సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని, పర్యావరణాన్ని సమతుల్యంగా ఉంచాలంటే మొక్కలు నాటడం తప్పనిసరిగా మారిందన్నారు. నర్తు రామారావు తన కుమార్తె పుట్టినరోజు సందర్భంగా 500 మొక్కలు నాటడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతీ ఒక్కరు ఇలా పుట్టిన రోజు, పెళ్లి రోజు, పండుగ దినాల్లో మొక్కలు నాటడం ఒక దినచర్యగా చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బిజేపి పలాస ఇంచార్జ్ రామానంద స్వామి, బిజెపి జిల్లా కార్యదర్శి ఎన్ రామారావు, పట్టణ అధ్యక్షుడు వైశ్యరాజు మోహన్ రాజు, కొత్తకోట జనార్ధన్, టిడిపి పట్టణ అధ్యక్షుడు బడ్డ నాగరాజు, సూర్యతేజ కళాశాల కరస్పాండెంట్ దానేటి పద్మజీ, నర్తు రామారావు కుటుంబ సభ్యులు ఎన్ పుణ్యవతి, లోకేష్ ప్రసన్న హరికృష్ణ ఎన్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ పాలన

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : రాష్ట్రంలో గత ప్రభుత్వం నిర్ణయాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక పరిస్థితులు చక్కదిద్దే ప్రయత్నాలు ముమ్మరం చేసారని తెలుగుదేశం పార్టీ జిల్లా లీగల్ సెల్ ప్రతినిధి పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు నాగరాజ్ పాత్రో, 17వ ఇన్ ఛార్జ్ జన్నెల సంతోష్, జనసేన ప్రతినిధి కర్రి నాగరాజు, తెలుగుదేశం పార్టీ జిల్లా మైనారిటీ సెల్ ప్రతినిధి ఎండీ జిలానీ తదితరులు అన్నారు. 16,17వార్డుల సచివాలయం అడ్మిన్ ప్రియాంక సమన్వయంతో ఆర్ & బి బంగ్లా ఆవరణలో మున్సిపల్ మేనేజర్ అప్పలస్వామి అధ్యక్షతన వార్డ్ సభను గురువారం నిర్వహించారు. వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ కార్యక్రమాలను మున్సిపల్ మేనేజర్, సచివాలయం అడ్మిన్ ప్రియాంక, వెల్ఫేర్ సెక్రటరీ హుస్సేన్ లు వివరించారు. సచివాలయం ద్వారా యధావిధిగా సేవలను అందిస్తున్నామని, హౌసింగ్ లబ్ధిదారులు డిసెంబర్ నాటికి ఇళ్ల నిర్మాణాలు జరిపించుకోవాలని స్పష్టం చేశారు. గత పాలక పక్షం విధానాలతో కూలిన వ్యవస్థలను గాడిలో పెడుతూ సంక్షోభాన్ని ఎదుర్కొంటూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పాలన సాగిస్తుందని, ఆర్థికభారం వెంటాడుతున్న సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా ఆరంభిస్తు ఇచ్చిన మాట నిలుపుకుంటుందని, హామీల మేరకు భవిష్యత్ లో మరిన్ని మంచి కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయని, ఏ ఒక్కరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలుపుతూ, ప్రజా సంక్షేమమే పరమావధి గా సాగుతున్న ప్రభుత్వాన్ని పాలకులని ఆశీర్వదించాలని నాగరాజ్ పాత్రో కోరారు. దివ్యాంగ పింఛను లబ్దిదారులు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాగానే 6వేల రూపాయలు పింఛను అందించారని, ఖచ్చితంగా "ఇది మంచి ప్రభుత్వం" అని కితాబిచ్చారు. కార్యక్రమంలో సచివాలయం కార్యదర్శులు స్వాతి, యర్రమ్మ, హేమలత, గీతారాణి, అర్పీలు సీతామహాలక్ష్మి, రజని, మహిళలు పాల్గొన్నారు. తురకవీధి సచివాలయం అడ్మిన్ సెక్రటరీ షేక్ జీనత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో 4,5, వార్డుల కౌన్సిలర్లు గేదెల శేఖర్, నారాయణ బెహరా, 11వ వార్డు కౌన్సిలర్ జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళా కార్యదర్శి ఆశి లీలారాణి, 6వ వార్డు మాజీ కౌన్సిలర్ కొరాయి ధర్మా తదితరులు పాల్గొని ప్రభుత్వ విధానాలను ప్రజలకు తెలిపి మద్దతు కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం ప్రజా సంక్షేమం దృష్ట్యా పనిచేస్తుంది అని తెలిపారు.

ఇకపై దుగానపుట్టుగలోనే పోలింగ్ బూత్

విశాలాంధ్ర-కవిటి : మండలంలో గల దూగాన పుట్టుగ పంచాయితీ గ్రామస్తులు, వృద్ధులు, వికలాంగులు తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు పక్క పంచాయతీ అయిన బెజ్జిపుట్టుగ పంచాయతీకి వెళ్లేవారు. వృద్ధులకు, వికలాంగులకు ఇది కష్టతరమైన పనని, తమ గ్రామంలోనే తమకు పోలింగ్ బూత్ ఏర్పాటు చేయవలసిందిగా ఇచ్ఛాపురం శాసనసభ్యులు డాక్టర్ బెందాలం. అశోక్ దుగానపుట్టుగ గ్రామస్తులు ఇటీవల వినతి పత్రం అందజేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే అశోక్ గ్రామాన్ని పరిశీలించి పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులు ఆదేశించారు. శాసనసభ్యులు అశోక్ ఆదేశాల మేరకు కవిటి మండల తాహసిల్దార్ బి మురళీమోహన్, ఎలక్షన్ డిటి శ్రీహరి, సివిఎస్ డిటి సంతోష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ ప్రియ.ప్రకాష్, ఆర్ఐ చూడామణి రెడ్డి, పంచాయితీ కార్యదర్శి చిన్నారి పంచాయతీని పరిశీలించారు. పోలింగ్ బూత్ ఏర్పాటునకు అన్ని వసతులు ఉన్నాయని ఇకపై దుగానపుట్టుగ గ్రామస్తులు దుగానపుట్టుగలోనే ఓటు హక్కు వినియోగించేందుకు వెసులబాటు అవుతుందని తెలిపారు. సమస్యను పరిష్కారం చేసినందుకుగాను శాసనసభ్యులు అశోక్ కు, ఎన్డీఏ ప్రభుత్వానికి దూగానపుట్టుగ గ్రామస్తులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దూగాన భద్రాచలం, ఎన్డీఏ కూటమి నాయకులు కృష్ణారావు, మాజీ సర్పంచ్ కృష్ణారావు, దివాకర్, సిసింద్రీ, ఢిల్లీ రావు, రాజశేఖర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి లడ్డూకు 30 టన్నుల పలాస జీడిపప్పు

జెండా ఊపి ప్రారంభించిన కేంద్ర మంత్రి రామ్మోహనాయుడు

విశాలాంధ్ర -పలాస: పలాస నుంచి తిరుమల తిరుపతి దేవస్థానానికి జీడిపప్పు లారీలు గురువారం కేంద్ర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహనాయుడు జెండా ఊపి ప్రారంభించారు. తిరుపతి వెంకన్నస్వామి లడ్డు ప్రసాదంలో జీడిపప్పు వినియోగిస్తారు. 50 ఏళ్ల తరువాత పలాస వ్యాపారి కోరాడ సంతోష్‌కుమార్ ఈ అవకాశాన్ని దక్కించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి రామ్మోహనాయుడు మాట్లాడుతూ పలాస జీడిపప్పును తిరుపతి బాలాజీ లడ్డులో వినియోగించడం హర్షనీయమని, ఈ ప్రాంతం చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నామన్నారు. భవిష్యత్‌లో పలాస ఖ్యాతి ప్రపంచ వ్యాప్తం కావాలని ఆకాంక్షించారు. అనంతరం ఎస్ఎస్ఎన్ ఇంటర్నేషనల్ అగ్రోస్ సంస్థ చైర్మన్ కోరాడ సంతోష్‌కుమార్ మాట్లాడుతూ తనకు వెంకటేశ్వరస్వామి ఇచ్చిన ఈ అవకాశంగా భావిస్తున్నామని, నాణ్యతతో రాజీ లేకుండా మొత్తం గ్రేడింగ్ చేయడంతో పాటు భక్తిశ్రద్దలతో జీడిపప్పు తయారు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అచ్చెన్నాయుడు, శిరీషాలు, ఆ సంస్థ అడ్వయిజర్ అందవరపు రతన్‌బాబు, పి.వి.సతీష్‌కుమార్, పారిశ్రామికవాడ అధ్యక్షుడు మల్లా రామేశ్వరరావు, టంకాల రవిశంకర్ గుప్తా, పిరుకట్ల విఠలరావు, ఎం.నరేంద్ర, గాలి కృష్ణారావులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్‌కి జిల్లా నుంచి ఐదుగురు

6 నుంచి జాతీయ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీలు

విశాలాంధ్ర-ఆమదాలవలస: అక్టోబర్ ఆరవ తేదీ నుంచి 13వ తేదీ వరకు జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీలు రెయిన్బో ఇంటర్నే షనల్ స్కూల్ నాగ్రోటా భగవాన్ హిమాచ ల ప్రదేశ్ లో నిర్వహించ నున్న పోటీలకు జిల్లా నుంచి ఐదుగురు లిఫ్టర్లు ఎంపిక అయ్యారు. జాతీయస్థాయి వెయిట్ లి ఫ్టింగ్ లో రాష్ట్రం తరపున ఉమ్మడి శ్రీకా కుళం జిల్లా నుంచి అయిదుగురు పాల్గొం టారని జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియే షన్ కార్యదర్శి కొత్తకోట శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆరు నుంచి 13 వరకు హిమాచల్ ప్రదేశ్లో జరగబోవు జాతీయ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల కు ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున జిల్లాకు చెందిన ఐదుగురు లిఫ్టర్లు ఎం పికయ్యారు. వీరు ఎంపికైనట్లు ఆంధ్రప్ర దేశ్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి టి. దీన్నా బాబు జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఐదుగురు ఎంపిక అయినట్లు అందులో మెన్ విభాగంలో ఇద్దరు, ఉమెన్ ముగ్గురు నీ ప్రకటించారు. పాలకొండకు చెందిన జి సునీల్ 102 కేటగిరి సీనియర్ విభా గంలో, పెద్దపాడు కు చెందిన ఎం తరుణ్ 81 కేటగిరి, 55 కేటగిరి డి హేమశ్రీ పెద్దపాడు యూత్ కేటగిరి జీ. వర్షిత ఆదవరం యూత్ జూనియర్లో, 64 కేట గిరి జి.లలిత పాలకొండ సీనియర్ విభా గంలో ఎంపికయ్యారు వీరందరూ హిమా చల్ ప్రదేశ్ లో జరగబోవు జాతీయ వైక్లి ఫ్టింగ్ పోటీలలో పాల్గొంటారని శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి కొత్తకోట శ్రీనివాసరావు తెలి పారు. ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ వెయిట్ లిఫ్టింగ్ వైస్ ప్రెసిడెంట్ ఐ. భాస్కర రావు, వెయి ట్ లిఫ్టింగ్ కోచ్ అప్పన్న పెదపాడు వీరు ఎంపిక పట్ల అభినందనలు తెలిపారు. జాతీయస్థాయిలో ఆంధ్రప్రదేశ్ ఖ్యాతి నిలపాలని ఆకాంక్షించారు.

పోలీసు సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత

- సిబ్బంది సమస్యల పరిష్కారానికి పోలీసు గ్రీవెన్స్ డే



విశాలాంధ్ర -శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : జిల్లా పోలీసు సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ వారి యొక్క సమస్యల పరిష్కారం కొరకు గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి, పోలీసు గ్రీవెన్స్ డే ను నిర్వహించారు. ఈ క్రమంలో జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు, ఆర్మ్ రిజర్వ్ పోలీసు సిబ్బంది, ఇతర విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న 32 మంది పోలీసులు వారి యొక్క శాఖ పరమైన,ఉద్యోగరీత్యా, వ్యక్తిగత సమస్యల గురించి జిల్లా ఎస్పీ గారి కు స్వయంగా విన్నవించుకున్నారు. పోలీసు సిబ్బంది బదిలీలు, సీనియారిటీ ప్రమోషన్స్, సరెండరు లీవ్స్ మంజూరు, ఇన్కమ్ టాక్స్ రికవరీ,ఆరోగ్య పరమైన సమస్యలు వంటి విషయాలు పై విన్నవించారు. ఎస్పీ వారి సమస్యలను కూలంకుషంగా విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతానని సిబ్బందికి భరోసా కల్పించారు.ఆయా ఫిర్యాదులపై సంబంధిత జిల్లా పోలీస్ కార్యాలయ(డిపివో) అధికారులతో మాట్లాడి, ఆ సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని ఆదేశించారు.

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

విశాలాంధ్ర-పలాస: పలాస డిగ్రీ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మీ ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెస్టు టూ వెల్త్ నినాదంతో విద్యార్థులు పారేసిన వ్యర్థాలతో వివిధ పనికి వచ్చే వస్తువులు తయారు చేశారు. దీనివలన వ్యర్థాల నిర్మూలన ద్వారా పరిసరాలు పరిశుభ్రత అవుతాయన్నారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ ఎల్.గణపతిరావు, ఐక్యూ ఎసి కోఆర్డినేటర్ వెంకటరమన, గ్రంథాలయ అధికారి నర్సింహులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

నీట్ పరీక్షలో ర్యాంకు సాధించిన దివ్యాంజలి

విశాలాంధ్ర - సంతబొమ్మాలి : ఈ మండలం బోరుభద్ర పంచాయతీ, గొదలాం గ్రామానికి చెందిన పిలక దివ్యాంజలి నీట్ పరీక్షల్లో ర్యాంక్ సాధించారు. మొట్టమొదటి (ఎంబీబీఎస్) నీట్ ఎంట్రన్స్ టెస్ట్ లో దివ్య అంజలి ర్యాంకు సాధించడం పట్ల గ్రామ పెద్దలతో పాటు, పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. గోదలాం గ్రామానికి చెందిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు, జాతీయస్థాయి వెయిట్ లిఫ్టర్, ప్రస్తుత ఉపాధ్యాయుడు పిలక ధనుంజయ్ కుమార్, కుమార్తె పిలక దివ్యాంజలి ఇటీవల నిర్వహించిన నీటి పరీక్షల్లో 720 మార్కులు గాను 535 మార్కులు సాధించారు. ఏలూరు జిల్లా, అల్లూరి సీతారామరాజు (ఆశ్రమ) కళాశాలలో చదువుతూ ర్యాంకు సాధించారు.

కంచిలిలో ఇది మంచి ప్రభుత్వం

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి : కంచిలి మండలం ఎంఎస్‌పల్లి, కొల్లూరు గ్రామాల్లో గురువారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని కూటమి నాయకులు నిర్వహించారు. టీడీపీ సీనియర్ నేత మాదిన రామారావు ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలను గూర్చి వివరించారు. అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ప్రజలకు అన్ని విధాలుగా మేలు జరుగుతుందని పేర్కొన్నారు.

ఎస్.వి.ఏస్‌లో ఘనంగా ఫ్రెషర్స్ డే

విశాలాంధ్ర-కొత్తూరు : స్థానిక శ్రీవేంకటేశ్వర డిగ్రీ కలశాలలో గురువారం డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థుల ఆటపాటలు నృత్యాలు అలరించాయి. కళాశాల డైరెక్టర్ జి.సుధారాణి, తమ కళాశాల ఆశయాలు, ప్రాధాన్యతలను వివరించారు. ప్రిన్సిపాల్ జి.కృష్ణారావు, అధ్యాపకులు విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కేజీబీవీ విద్యార్థినిలు ఎంపిక

విశాలాంధ్ర - పొందూరు: శ్రీకాకుళంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలలో నిర్వహించిన పోటీలలో ప్రతిభను కనబర్చిన మండలంలోని లోలుగు కేజీబీవీకి చెందిన ముగ్గురు విద్యార్థినిలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు గురువారం ప్రిన్సిపాల్ ఆర్.సౌమ్య, వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎం. రూపవతి తెలిపారు. అండర్-14 విభాగంలో షాట్పుట్లో డి.హాసిని మొదటిస్థానం, అండర్-17 విభాగంలో కె. జానకి డిస్కస్ త్రోలో మూడో స్థానం, అండర్-17 విభాగంలో యం.ద్రాక్ష షాట్పుట్లను, డిస్కస్ త్రోలోను మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిలను ప్రిన్సిపాల్ సౌమ్య, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

మట్టవానిపేటలో మెడికల్ క్యాంప్

విశాలాంధ్ర-జలుమూరు: జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి కరవంజ పంచాయతీ మట్టవానిపేట గ్రామంలో గురువారం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పర్యవేక్షణ అధికారి చిన్న రాజులు మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో సీజనల్ వ్యాధులు అనేకు సంభవిస్తున్నాయని ప్రజలను చైతన్య పరిచారు. వీటిని ఎదుర్కొనే మార్గాలను సూచనలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు హెచ్ ఎస్ సార్వాని, ఎమ్మెల్యే లక్ష్మీబాయి, ఆరోగ్య కార్యకర్తలు బోయిన రవి నాగేశ్వరరావు, ఆశ ఆదిలక్ష్మి పలువురు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్ ఆకస్మిక పర్యటన

విశాలాంధ్ర -రణస్థలం: జిల్లా ఆకస్మిక పర్యటన కు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు విచ్చేశారు. రణస్థలం రామతీర్థాలు జెంక్షన్ వద్ద ఆయనకు కూటమి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వర రావు తోపాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఈ-క్రాప్ త్వరగా నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-సోంపేట: మండలంలో ఖరీఫ్ సాగు చేస్తున్న రైతులందరూ ఈ-క్రాప్‌ను వెంటనే నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి బొర్ర నర్సింహమూర్తి కోరారు. మండలం సిరిమామిడి, శాసనాం గ్రామాల్లో గురువారం వేలిముద్రల నమోదు కార్యక్రమాలను పరిశీలించారు. వ్యవసాయ సహాయకుల వద్దకు ఆధార్‌కార్డు, 1బి పట్టుకుని వెళ్లి ఈ నెల 30లోగా నమోదు చేసుకోవడం ద్వారా ప్రభుత్వ ప్రయోజనాలు పొందేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. మండలంలో ఇంత వరకు85 శాతం ఈ-క్రాప్ నమోదు జరిగిందని పేర్కొన్నారు.

ఇంకా దొరకని ఆచూకీ

విశాలాంధ్ర-సోంపేట: సముద్రపు వేటకు వెళ్లి గల్లంతైన బారువ పంచాయతీ కొత్తూరు గ్రామానికి చెందిన రట్టి అప్పన్న ఆచూకీ ఇంత వరకు లభించలేదు. బుధవారం వేకువజామున అదే గ్రామానికి చెందిన మరో ముగ్గురుతో కలిసి అప్పన్న వేటకు వెళ్లి తిరిగి వస్తున్న సందర్భంలో సముద్రపు అలలకు తెప్ప బోల్తాపడడంతో మిగతా ముగ్గురు రట్టి వీరాస్వామి, ఎర్ర మోహనరావు, లండ యాదవరావులు సురక్షితంగా ఒడ్డుకు చేరుకోగా రట్టి అప్పన్న మాత్రం సముద్రంలో కొట్టుకుపోవడంతో విషయం తెలుసుకున్న గ్రామస్తులు అప్పన్నను రక్షించేందుకు అన్ని విధాలుగా ప్రయత్నించి విఫలమయ్యారు. 36 గంటలు గడచినా గురువారం రాత్రి వరకు అప్పన్న ఆచూకీ లభించకపోవడంతో గ్రామంలో ఇంకా విషాదఛాయలు అలముకునే ఉన్నాయి. ఈ నేపథ్యంలో 2వ రోజు గురువారం బారువ కొత్తూరు గ్రామస్తులు సముద్రపు వేటను బంద్ చేశారు.

గ్రామ సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మంత్రి లోకేష్ ను కలిసిన రాష్ట్ర గ్రామ వార్డు సచివాలయం ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు

విశాలాంధ్ర-కవిటి: గ్రామ సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ వార్డు సచివాలయం ప్రభుత్వ ఉద్యోగుల సంఘం శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు పొల్లాయి అశోక్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ వార్డు సచివాలయం ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తరపున మంత్రి నారా లోకేష్ ను విశాఖపట్నం నోవటెల్లో సచివాలయం ప్రభుత్వ ఉద్యోగుల సంఘం శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు పొల్లాయి అశోక్ మర్యాద పూర్వకంగా కలిసి రాష్ట్రంలో ఉన్న గ్రామ సచివాలయం ఉద్యోగుల సమస్యలు,పలు అంశాలపై మంత్రి లోకేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ స్పందిస్తూ తాము ఇప్పుడు సచివాలయం వ్యవస్థ మార్పులు గురించి ఆలోచిస్తున్నామని, త్వరలోనే అన్ని సచివాలయ సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి, మంచి నిర్ణయాలు తప్పకుండా తీసుకుంటామని చెప్పినట్లు అశోక్ తెలిపారు.

గంగ చోళ పెంటలో ఇది మంచి ప్రభుత్వం

విశాలాంధ్ర- గజపతి నగరం : మండలంలోని గంగ చోళ పెంట గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కనకల మురళి ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు 100 రోజుల పాలన అద్భుతంగా ఉందని ప్రజా సమస్యల కోసం రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం ఆయన పాటుపడుతున్నారని తెలిపారు సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజా సమస్యల ను ఎప్పటికప్పుడు పరీక్షిస్తున్న ఏకైక నాయకుడు చంద్రబాబు అని అన్నారు గ్రామంలో ప్రతి ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లను అంటించారు ఈ కార్యక్రమంలో సచివాలయ సెక్రటరీ సన్యాసినాయుడు మరియు ఇతర సిబ్బంది టీడీపీ నాయకులు కనకల రాము నాయుడు కర్రి సత్యనారాయణ టి సత్యనారాయణ ఎం జగన్నాథం మరియు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ సిహెచ్ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

విశాలాంధ్ర గజపతి నగరం : గజపతినగరం శ్రీ భవిష్య కాలేజీలో విద్యార్థిని విద్యార్థులకు మాదకద్రవ్యాల జోలికి పోకుండా ఉండేందుకు ఎవర్నెస్ క్యాంప్ ను స్థానిక ఎస్సై కే లక్ష్మణరావు ఆధ్వర్యంలో సంకల్పం అనే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామని అనంతరం విద్యార్థిని విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వెంకన్నా.. బాబుకు బుద్ధిని ప్రసాదించు...

- సూపర్ సిక్స్ అమలు చేయలేక స్వామి లడ్డూ పై ఆరోపణలు
- ముఖ్యమంత్రి పై విరుచుకుపడ్డ ఎమ్మెల్సీ నర్తు

విశాలాంధ్ర-కవిటి: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంచి బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ వేంకటేశ్వర స్వామి చిత్రపటానికి పాలాభిషేకాన్ని శాసనమండలి సభ్యులు నర్తు రామారావు చేపట్టారు.ఈ మేరకు గురువారం మండలంలోని లండారిపుట్టుగ సమీపంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో మాజీ ఎంపీపీ చామంతి,వైసిపి యువ నాయకులు శివాజీ, అశోక్,నంతు,తులసయ్య లతో కలసి వెంకటేశ్వర స్వామి చిత్రపటానికి ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయ జీవితమంతా కుట్రలు,కుతంత్రాలతోనే నడిచిందని తీవ్రంగా ఆరోపించారు.పిల్లకిచ్చిన మామ దేవుడు లాంటి ఎన్టీ రామారావును వెన్నుపోటు పొడుస్తూ ముఖ్యమంత్రి పీఠాన్ని పొందిన చంద్రబాబు అప్పుడే తీవ్ర అపచారం చేశారని ఎద్దేవా చేశారు. టీటీడీ మీద, వెంకటేశ్వర స్వామి పైన ఆరోపణలు చేయడం చంద్రబాబుకు కొత్తేమీ కాదంటూ ఆయన చేసిన ఆరోపణలను గుర్తు చేశారు. గతంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా తిరుమలలో అపవిత్రం జరిగిందంటూ చేసిన ఆరోపణలను ప్రజలు మరిచిపోరన్నారు. స్వామివారికి చెందిన ఏడుకొండలలో,మూడు కొండలు క్రైస్తవులకు ధారాధాత్తం చేశారని అప్పట్లో ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు వివాదం చేశారని గుర్తు చేశారు. అనంతరం అధికారంలోకి వచ్చాక ఆ వ్యవహారం వదిలేశారు.సారా కాంట్రాక్టర్లను,తీవ్ర అవినీతి ఆరోపణలలో కూరుకుపోయిన వ్యక్తులను తిరుమల తిరుపతి దేవస్థానం పాలకవర్గంలో కీలక పదవులను ఇచ్చిన రోజు అపవిత్రం అనే ఆలోచన రాలేదా అంటూ ముఖ్యమంత్రిని ప్రశ్నించారు.అధికారంలోకి వచ్చేదానికి గతంలో మీరు ఎన్నో ఆరోపణలు చేశారని,అధికారంలోకి వచ్చాక ఒక ఆరోపణనైన రుజువు చేశారా అని నిలదీశారు.ప్రభుత్వం ఏర్పడి వందరోజులు పూర్తయిన నేపథ్యంలో ప్రజల్లోకి ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం ద్వారా వెళుతున్న సందర్భంగా సూపర్ సిక్స్ హామీల అమలను ప్రజలు ప్రశ్నిస్తారని ముందు చూపుతో డైవర్షన్ రాజకీయాలకు చంద్రబాబు పూనుకున్నారని ఆయన ఆరోపించారు.ఈ దేశంలో ఏ ప్రభుత్వము అమలు చేయలేనన్ని సంక్షేమ పథకాలను గత ప్రభుత్వం అమలు చేసిందని ఈ సందర్భంగా రామారావు చెప్పుకొచ్చారు.ఈ వంద రోజుల పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందనే విషయాన్ని తెలుసుకున్న చంద్రబాబు మతాన్ని అడ్డం పెట్టుకొని హిందువుల మనోభావాలతో రాజకీయం చేస్తున్నారని విమర్శించారు.ఇప్పటికైనా ఇచ్చిన హామీలను ఎప్పటి నుంచి అమలు చేస్తారో రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వంలోనే స్వామి ప్రసాదానికి అపచారం జరిగిందని,ఎవరి అధికారంలో అపవిత్రం జరిగిందో వాళ్లే జబ్బలు చరుచుకుంటూ గత ప్రభుత్వంపై నిందారోపణలను చేస్తుండడం విడ్డూరంగా ఉందని అన్నారు.ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వానికి ఆశీర్వదించిన ప్రజలు,ఈ సూపర్ సిక్స్ హామీల అమల్లో స్పష్టత లేకపోవడంతో ప్రభుత్వం పై విమర్శలను చేస్తున్నారని అన్నారు. ఈ వ్యవహారం నుంచి తప్పించుకోవడానికి ఇటువంటి చౌకబారు ఆరోపణలు చేసిన ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్సీ రామారావు డిమాండ్ చేశారు.పార్టీ అధ్యక్షుని ఆదేశాల మేరకు ఈనెల 28వ తేదీన ప్రాయశ్చిత్త కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని చెప్పారు.చంద్రబాబు నాయుడుకు మంచి బుద్ధిని ప్రసాదించాలని ప్రార్థిస్తూ స్వామివారి దర్శనానికి బయలుదేరుతున్నట్టు రామారావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఉత్తరాంధ్ర' వెనుకబాటుకు కారణం పాలకులే..!

విశాలాంధ్ర-పలాస: ఉత్తరాంధ్ర అంటేనే వలసలకు చిరునామా అని, వెనకబడ్డ ఉత్తరాంధ్రను దశాబ్దాలుగా పాలిస్తున్న దళారీ పాలకుల పాలన విధానమే కారణమని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు ఆరోపించారు. గురువారం కాశీబుగ్గ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాధవరం మాట్లాడుతూ ఉత్తరాంధ్రను పాలించిన టిడిపి, వైసిపిలు ప్రాంతీయ పార్టీ అయినా జనసేన పార్టీలు కలిసి బిజెపి భజన చేస్తున్నాయన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగేటప్పుడు ప్రత్యేక హెూదా 10 నుండి 15 సంవత్సరాలు ఇస్తామని హామీ ఇచ్చారని, విభజన హామీ చట్టాన్ని అమలు చేస్తామని, వెనకబడ్డ ఉత్తరాంధ్రకు ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తామని, పారిశ్రామిక అభివృద్ధి చేస్తామని కల్లబొల్లి మాటలు చెప్పారని విమర్శించారు. ప్రస్తుతం అధికారంలో ఉండి 10 ఏళ్ల పూర్తి చేసుకున్నారని, ఉత్తరాంధ్రకు బిజెపి ఏం చేసిందని ప్రశ్నించారు? గత పది సంవత్సరాలుగా పాలిస్తున్న ఈ మూడు పార్టీలు ముఖ్యంగా టిడిపి, వైసిపిలు ఉత్తరాంధ్ర ప్రజలకు మీరు చేసింది ఏమిటో చెప్పాలన్నారు. సుజన స్రవంతి ప్రాజెక్టు ద్వారా ఉత్తరాంధ్రలో ఉన్న సుమారు 25 చిన్న, పెద్ద నదులు వాటిని అనుసంధించి పది లక్షల ఎకరాలకు నీరు అందిస్తామని చెప్పారని వాటిని పట్టించుకోకుండా తీరా అధికార పక్షం మీద ప్రతిపక్షం, ప్రతిపక్షం మీద అధికార పక్షం అంటూ నెట్టుకున్నారే తప్ప ఉత్తరాంధ్రకు సాగునీరు తాగునీరు అందించే విషయంలో సుజల స్రవంతి ప్రాజెక్టు పోలవరం అనుసంధానం చేయడంలో ఈ రెండు పార్టీలు విఫలమయ్యాయని దుయ్యబట్టారు. మరోవైపు విశాఖపట్నానికి ఉత్తరాంధ్రకు తలమానికంగా ఉన్న విశాఖ ఉక్కును నడి బజారులో నగ్నంగా అమ్మేస్తుంటే ఈ రెండు పార్టీలు ఎందుకు నోరు మెదపడం లేదని, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి కీలకంగా ఉన్నారని కాబట్టి విశాఖ ఉక్కును అమ్మొద్దని వెనకబడ్డ ఉత్తరాంధ్రకు పారిశ్రామిక అభివృద్ధి కొరకు లేదా ఉత్తరాంధ్రని పోలవరం నుండి సృజన స్రవంతి అనుసంధానం చేసి ఇక్కడ రైతాంగాన్ని ప్రజలను ఆదుకొని వలసల నివారించాలని డిమాండ్ చేసారు. తమ డిమాండ్ లతో ఈనెల 29న టెక్కలి అంబేద్కర్ భవనంలో ఒక సెమినార్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఐఎఫ్ టియు జిల్లా కన్వీనర్ జుత్తు.వీరాస్వామి, పిడియస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిల.వినోద్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు మామిడి భీమారావు, నాయకులు మురిపింటి తాతారావు, అరుణోదయ జిల్లా అధ్యక్షులు సొర. రామారావు, ఆదివాసి సంఘం నాయకులు బంగ్లా కుమార్ పాల్గొన్నారు.

గ్రామాలు, వార్డులను సందర్శించిన అధికార బృందాలు

సమస్యలు తెలుసుకొని పరిష్కార చర్యలు

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశాల మేరకు గురువారం అన్ని మండలాలు, పట్టణాల్లో గ్రామ సందర్శన, వార్డు సందర్శన కార్యక్రమాన్ని అధికారుల బృందాల ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల నోడల్ అధికారి నేతృత్వంలో మండలస్థాయి అధికారులంతా ఒక బృందంగా మండలంలోని ఒక గ్రామానికి వెళ్లి గ్రామంలోని వివిధ ప్రభుత్వ సంస్థల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఆయా గ్రామంలోని ప్రజా సమస్యలు తెలుసుకొని స్థానికంగా పరిష్కరించదగిన వాటిని అక్కడే పరిష్కారం చేసి జిల్లాస్థాయిలో పరిష్కరించదగిన సమస్యలను ఆయా శాఖల జిల్లా అధికారులకు నివేదించారు. జిల్లాలోని 27 మండలాలు, విజయనగరం నగరపాలక సంస్థ, మూడు మునిసిపాలిటీల్లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని పారిశుద్ధ్య పరిస్థితులు పరిశీలించడం, ఇళ్ల నిర్మాణ ప్రగతిని తెలుసుకోవడం, అంగన్‌వాడీ కేంద్రం, ఆరోగ్యకేంద్రాల ద్వారా అందుతున్న సేవలను పరిశీలించడం, పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిర్వహణ, మెనూ అమలు, విద్యార్థుల ప్రమాణాలు ఏవిధంగా వున్నాయనే అంశాలను పరిశీలించారు. గ్రామంలో రైతుసేవా కేంద్రాల పనితీరు, రేషన్‌షాపుల పనితీరును పరిశీలించారు. డెంకాడ మండలం గొలగాంలో జిల్లా ఉద్యాన అధికారి, మండల నోడల్ అధికారి ఏ.వి.ఎస్.వి.జమదగ్ని ఆధ్వర్యంలో గ్రామ సందర్శన కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో తాగునీటి సమస్యలు వున్నట్టు గుర్తించారు. తాగునీటి పథకాల నిర్వహణ పంచాయతీలకు భారంగా వున్నందున వాటి మరమ్మత్తులను వెనువెంటనే చేపట్టలేకపోతున్నట్టు గుర్తించి నివేదించారు. నెల్లిమర్ల మండలం మొయిద విజయరాంపురంలో నోడల్ అధికారి, హౌసింగ్ ప్రాజెక్టు డైరక్టర్ వి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామసందర్శన కార్యక్రమం నిర్వహించి గ్రామంలో అధికారులు పర్యటించారు. ప్రజల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. వివిధ ప్రభుత్వ పథకాల అమలుతీరును తెలుసుకొని, వాటి అమలులో వున్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించే ప్రయత్నం చేశారు. గుర్ల మండలం రౌతుపేటలో నోడల్ అధికారి పెంటోజీరావు ఆధ్వర్యంలో మండల అధికారుల బృందం గ్రామ సందర్శన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్‌ల ఏర్పాటు, తాగునీటి ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాల్సి వుందని నివేదించారు. గ్రామంలో వి.ఆర్.ఏ. పోస్టు ఖాళీగా వుందని భర్తీచేయాలని కోరారు. గజపతినగరం మండలం శాలిపేటలో గ్రామ సందర్శన కార్యక్రమాన్ని నోడల్ అధికారి, జిల్లా సహకార అధికారి రమేష్ నేతృత్వంలో నిర్వహించి గ్రామస్థుల సమస్యలు తెలుసుకున్నారు.

వరి విత్తనాల్లో కేలీలు

సకాలంలో అందని ఎరువులు

సర్వసభ్య సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారిపై సభ్యుల ధ్వజం..

అధికారులకు జేడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు దిశా నిర్దేశం..

విశాలాంధ్ర-వేపాడ : వ్యవసాయ అధికారులు ఈ ఏడాది రైతులకు సరఫరా చేసిన విత్తనాల్లో కేలీలు బయటపడ్డాయని అలాగే సకాలంలో ఎరువులు అందక రైతులు అధిక ధరలకు ఎరువుల కొనాల్సి వచ్చిందని వ్యవసాయ అధికారిపై సభ్యులు ధ్వజమెత్తారు. మండల కేంద్రమైన వేపాడ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల పరిషత్ అధ్యక్షుడు దొగ్గ సత్యవంతుడు (సతీష్) అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా శాఖల వారీగా సమావేశం కొనసాగించగా ముందుగా వ్యవసాయ శాఖ అధికారి తమ శాఖ నిర్వహిస్తున్న పనులపై వివరించగా సోంపురం ఎంపీటీసీ సభ్యులు ఆకుల సత్యనారాయణ ఈ ఏడాది రైతులకు పంపిణీ చేసిన వరి విత్తనాలు 1121 రకం కేలీలు బయటపడ్డాయని దానివలన పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నా రు. అలాగే జెడ్పిటిసి సభ్యులు శానాపతి అప్పారావు రైతులకు ఎరువులు సకాలంలో అందించలేదని ప్రైవేటు ఎరువుల దుకాణాల డీలర్లను ఆశ్రయించి అదిక ధరకు కొనాల్సిన దుస్థితి ఏర్పడిందని జిల్లా పరిషత్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై జడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు జిల్లా వ్యవసాయ శాఖ జెడికి ఫోన్ లో మాట్లాడి క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించిన అలాగే ఎరువులను సకాలంలో రైతులు అందేలా చూడాలని సూచించారు. అలాగే ప్రైవేటు డీలర్లు అధిక ధరలకు ఎరువులు అమ్మకుండా నియంత్రించేలా చూసుకునే బాధ్యత ఏఓపై ఉందని అలా జరగకుండా చూసే బాధ్యత మీదేనని ఏఓ సిబి యశ్వంత్ రావుకి ఆదేశించారు. అలాగే ఈ ఏడాది మండలంలో ఈక్రాఫ్ 100 శాతం పూర్తయిందని ఈ కేవైసి కూడా 81 శాతం పూర్తి చేశామని తెలిపారు ఇంకా మిగిలిన రైతులు ఎవరైనా ఉంటే ఈ కేవైసీ చేయించుకోవాలని కోరారు. అలాగే గ్రామాల్లో వీధిలైట్లు వేయాలని సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్లును కోరిన పట్టించుకునే దాఖలాలు లేవని సభ్యులు సభ దృష్టికి తీసుకు రాగా విద్యుత్ శాఖ ఏఈ సూరిబాబు స్పందిస్తూ ఎనర్జీ అసిస్టెంట్లతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామాల్లో వీధిలైట్లు వేయించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే డ్వాక్రా సంఘాల్లో పనిచేస్తున్న విఓఏలను తమకు తెలియకుండా తొలగించారని ఏపీఎం ఏ.వి రమణను నిలదీయగా ముందుగా నోటీసులు ఇచ్చి గ్రామాల్లో సంఘాల తీర్మానాలతోనే తొలగించడం జరుగుతుందని సమాధానమివ్వగా ముందుగా నోటీసులు ఇచ్చి సంఘాల తీర్మానాలు జరిగిన తర్వాతే విధుల నుంచి తొలగించాలని అన్నారు.అలాగే పలు శాఖల అధికారుల పనితీరులపై సభ్యులు ధ్వజమెత్తగా గౌరవ సర్పంచులు ఎంపీటీసీల ఆమోదంతో గ్రామాల్లో పనులు చేయించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం 10వ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర- గజపతి నగరం: సిపిఎం పార్టీ 10వ జిల్లా మహాసభలు నవంబర్ 9 10 తేదీలలో గణపతి నగరం బోద సింగి వేట వద్దగల శ్రీ లక్ష్మీ నారాయణ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభ జయపదానికి జిల్లా వ్యాప్తంగా మరియు గజపతి నగరం నలుమూలల నుండి ప్రజలు అభిమానులు ఆర్థికంగా సహకరించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ గురువారం గజపతినగరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు మహాసభలో ఈ మూడేళ్ల కాలంలో చేసిన ప్రజా పోరాటాలు ఉద్యమాలు సమీక్ష చేసి భవిష్యత్తు కర్తవ్యాల రూపొందించుకొని నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వాలు అయినా అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల కు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు విధానాలు తేడా లేకుండా పాలకులు, పాలనను సాగిస్తున్నారు కేంద్రం రాష్ట్రాల హక్కుల హరిస్తుంది మన రాష్ట్రానికి ప్రత్యేక హెూదా విభజన హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తున్నదని కేంద్రానికి వ్యతిరేకంగా పోరాడి అన్ని రాజకీయ పార్టీలు సాధించాలని విజ్ఞప్తి చేశారు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని రైతుకు గిట్టుబాటు ధర లేదని కూలీలు వలసలు ఆగడం లేదని నిరుద్యోగ సమస్య పరిష్కారం కావడం లేదని కార్మిక హక్కులు కాలరాస్తున్నారని ప్రజాస్వామ్య రాజ్యాంగ హక్కులకు తిలోదకాలిస్తున్నారన్నారు కావున ప్రజా సమస్యలు పరిష్కారానికి భవిష్యత్తులో చేయబోయే పోరాటాలు ఉద్యమాలపై నిర్ణయాలు చేస్తామని అందుకని ఈ మహాసభ జయప్రదానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకర్రావు తోత్తడి వెంకటరమణ శ్రీ జి శ్రీనివాస్ రాకోటి రాములు పాల్గొన్నారు.

తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధి చేసే ప్రభుత్వం

బొబ్బిలి శాసనసభ్యులు బేబీ నాయన

విశాలాంధ్ర-రామభద్రపురం : తెలుగుదేశం ప్రభుత్వము అభివృద్ధి చేసే ప్రభుత్వమని బొబ్బిలి శాసనసభ్యులు రావు వెంకట కుమార కృష్ణ రంగారావు అలియాస్ బేబీ నాయన అన్నారు. గురువారము నాయుడు వలస గ్రామంలో ఇది మంచి ప్రభుత్వము అనే కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వము స్టిక్కర్లను అంటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల లో భాగంగా మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒక్కొక్క హామీని నెరవేర్చుకుంటూ వస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా గ్రామాలలో తిరుగుతూ ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళడం జరుగుతుందని అన్నారు. 3000 రూపాయలు పెన్షన్ 4000 రూపాయలు చేసి వృద్ధులకు వితంతువులకు అందించడం జరుగుతుందని అన్నారు. అలాగే వికలాంగులకు 6000 రూపాయలు పింఛన్ ప్రభుత్వం అందజేయడం జరుగుతుందని అన్నారు. గ్రామపంచాయతీలో బలోపేతానికి 1453 వందల కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసి గ్రామపంచాయతీలు ఖాతాలో జమ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి చింతల రామకృష్ణ, మామిడి వలస ఎంపిటిసి, టిడిపి జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మడక తిరుపతి నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కరణం విజయభాస్కర్, జిల్లాబీసీ సెల్ ఉపాధ్యక్షులు కర్రోతు తిరుపతిరావు పలువురు సర్పంచులు ఎంపీటీసీలు ప్రభుత్వ అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇక్కడ జరభద్రం : పొంచి ఉన్న ప్రమాదం

విశాలాంధ్ర-మందస: మందస బస్టాండ్ నుంచి మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లే దారిలో అంగన్వాడీ కేంద్రం పక్కన రోడ్డు మధ్య మర్రిచెట్టుకి సంబంధించి పెద్ద కొమ్మలు కిందికి వేలాడి ఉన్నాయి. కిందికి వేలాడిన ఈ కొమ్మలకు విద్యుత్ తీగలు అడ్డుగా ఉండడంతో వేలాడిన కొమ్మలు రోడ్డు మధ్యలో కింద పడలేదు. ఇక్కడ ప్రమాదం పొంచి ఉంది. ఈ మర్రిచెట్టు కొమ్మలు ఏ క్షణానైనా నేల కూలిపోయే అవకాశాలు ఉన్నాయి. అడ్డుగా ఉన్న కొమ్మలు ఈదురు గాలులు ప్రమాదంతో ఎప్పుడైనా నేలకూలితే విద్యుత్ తీగెలు తెగి విద్యుత్ స్తంభాలు కూడా ఈ లైన్‌లో నేల కూలిపోయే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇదే స్థలం వద్ద ఐదేళ్ల కిందట రోడ్డుపై నడిచి వెళ్లే ప్రజలపై మర్రిచెట్టు కొమ్మలు పడడంతో స్థానికంగా ఇద్దరు వ్యక్తులు చనిపోయారు. కాగా ఇదే రోడ్డు మీదుగా ప్రభుత్వాసుపత్రి, మండల పరిషత్, ఎం.ఇ.వో, ఉపాధి, వెలుగు, ఐసిడిఎస్, తహశీల్దార్, విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయాలతో పాటు పోలీసు స్టేషన్‌కు తరుచు ప్రజలు వెళ్తుంటారు. ఐటిడిఎ, ఇంజనీరింగ్, విద్యాశాఖా కార్యాలయాలు కూడా ఉన్నాయి. ఇదే దారిలో రెల్లివీధి, కంచుమాయి కాలనీ ప్రజలు వెళ్తుంటారు. అంగన్వాడీ కేంద్రం పక్కనే ఇలా రోడ్డు మధ్యలో మర్రిచెట్టు కొమ్మలు కిందికి వేలాడి మర్రిచెట్టు కొమ్మలు, విద్యుత్ తీగెలు నేల కూలిపోయే ప్రమాదం ఉండడంతో అంగన్వాడీ కేంద్రంలో చేరిన పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రజల ప్రాణాలకు నష్టం వాటిల్లక ముందే రోడ్డుకి అడ్డంగా ఉన్న మర్రిచెట్టు కొమ్మలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

దివ్యదర్శన యాత్ర పథకాన్ని పునః ప్రారంభించాలి

ముఖ్యమంత్రికి సామాజిక కార్యకర్త గొనప అప్పన్న లేఖ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : 2017వ సంవత్సరంలో ప్రవేశ పెట్టిన దివ్య దర్శన యాత్ర పథకాన్ని తిరిగి పునః ప్రారంభించాలని కోరుతూ, బోరుభద్ర గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త గొనప అప్పన్న రాష్ట్ర ముఖ్యమంత్రి కి లేఖ రాసినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా సంవత్సరానికి 10,000 మంది యాత్రికులకు 100 కోట్ల బడ్జెట్ కేటాయించి, రాష్ట్రంలోని ప్రతిజిల్లా నుంచి మండలాల వారీగా, ఒక్కో కుటుంబం నుండి అయిదుగురు చొప్పున నెలకు 200 మందికి దశలవారీగా అవకాశం కల్పించారనీ ఆ లేఖలో పేర్కొన్నట్లు తెలిపారు. దేవాదాయ శాఖ, ఏపీఆర్టీసీ బస్సుల ద్వారా 5 రోజుల పాటు రాష్ట్రము లోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన తిరుపతి , విజయవాడ , కాణిపాకం , శ్రీకాళహస్తి , అన్నవరం , సింహాచలం తదితర ఆలయాల దర్శనం చేయించి , యాత్రకు సంబంధించి రవాణా , భోజన , వసతి ఉచితంగా అందిస్తూ, దేవాలయాల సందర్శన చేస్తూ ఆధ్యాత్మిక భావనతో ఎంతో సంతృప్తి పొందేవారనీ ఆ లేఖలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.

మేనేజ్ మెంట్" విద్యతో ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ఈనాటి పోటీ ప్రపంచంలో మేనేజ్‌మెంట్ విద్య ఎన్నో ఉపాధి అవ కాశాలు కల్పించి యువతకు ఉజ్వల కెరీరను అందిస్తున్నట్లు వక్తలు, ఈ రంగంలోని నిపుణులు అభిప్రాయపడ్డారు. స్థానిక సన్ డిగ్రీ మరియు పీజీ కళాశాల ఆధ్వర్యంలో "గ్రాహ్య - 2024" పేరిట మేనేజ్మెంట్ ఫెస్ట్ గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హజరైన డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య పి. సుజాత మాట్లాడుతూ, మేనేజ్ మెంట్ విద్య యొక్క అవశ్యకత, దేశ ప్రగతిలో దీని పాత్ర గురించి విద్యార్థులకు వివరించారు. భావవ్యక్తీకరణ, ఆశావాహ దృక్పథం భాషా నైపుణ్యత వంటి అంశాలను మెరుగు పరుచుకుంటే మంచి ఫలితాలు సాధించే అవకాశ ముందన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న డా. బిఆర్ఏయూ పూర్వ రిజిస్ట్రార్, మేనేజ్ మెంట్ రంగ నిపుణులు ఆచార్య జి. తులసీరావు ప్రసంగిస్తూ జీవితంలో విద్యార్థి దశ ఎంతే కీలమని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి తమ కెరీర్ ను ప్రణాళిక బద్ధంగా, ఉన్నతంగా మలుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక సంస్థ డైరెక్టర్ ఉమామహేశ్వరరావు, సన్ కళాశాల ప్రిన్సిపాల్ పి.జయరాం డైరెక్టర్ పి. మురళీకృష్ణ, స్టోర్ ఆఫ్ ఫౌండర్ హర్షవర్ధన్, ఛార్టెడ్ అకౌంట్ టి.తేజస్విని, డిసిఎంఎస్ విభాగాధిపతి పి. కుసుమలక్ష్మీ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నడవాలన్న నరకమే...

పక్కనే సచివాలయం



విశాలాంధ్ర-నందిగాం: మండలం కవిటి అగ్రహారం ప్రధాన రహదారిపై మురుగు నిలిచి గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు. రహదారి కన్నా కాలువ ఎత్తులో ఉండటంతో మురుగు రహదారిపై నిత్యం నిలిచి రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.